క్లుప్తంగా

ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తు గడువు పెంపు

మణుగూరురూరల్: ఐటీఐ కళాశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తు గడువును పొడిగించినట్లు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ బి.ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటనలో ఆయన వివరాలు వెల్లడించారు. 2023 విద్యాసంవత్సరానికి గాను ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో ప్రవేశాల కోసం ఈ నెల 19వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మణుగూరు ఐటీఐలో ఫిట్టర్, ఎలక్ట్రిషియన్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెన్స్ (కోపా) కోర్సులలో చేరేందుకు విద్యార్థులు కనీసం పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, ఆగస్టు 1, 2023 నాటికి 14సంవత్సరాలు నిండి ఉండాలని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 19వ తేదీలోగా తమ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను స్కాన్ చేసి వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

2కే రన్ విజయవంతం చేయండి

భద్రాచలంఅర్బన్: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా భద్రాచలం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఈ నెల 12న జరగనున్న 'తెలంగాణ 2కే రన్'లో అధిక సంఖ్యలో యువకులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటంలో తెలిపారు. కార్యక్రమంలో 12వ తేదీన ఉదయం 6 గంటలకు భద్రాచలం జూనియర్ కాలేజీ గ్రౌండ్ నుంచి ఫారెస్ట్ చెక్ పోస్ట్ (గోదావరి బ్రిడ్జ్ ఎంట్రన్స్ పాయింట్) వరకు ఈ 2కె రన్ కొనసాగనున్నట్లు తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొనాలని కోరారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

అశ్వారావుపేటరూరల్: సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోగినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజలు కోరుకున్న ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు నెరవేర్చకుండా బీఆర్‌ఎస్ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను నిర్వహించడాన్ని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజు, ధర్ముల శ్రీరాములు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం

చండ్రుగొండ: మండలంలోని దారమచర్ల పంచాయతీ రామక్కబంజర్‌లో బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్ఠా మహోత్సవం శనివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. బొడ్రాయితోపాటు ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. వందలాది మంది భక్తులు వీక్షిస్తుండగా పండితుల వేదమంత్రోత్సరణ కార్యక్రమం సాగింది. భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి, సర్పంచ్ ఇర్పా లక్ష్మీపతి పాల్గొని పూజలు చేశారు.

ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

దుమ్ముగూడెం: ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తున్న వారు తమ పిల్లలను 10వ తరగతి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి చదివించాలని ఏవీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూప నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం లక్ష్మీనగరం గ్రామంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ (ఏవీఎస్పీ) ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ వారి పిల్లలను కార్పొరేట్ పాఠశాలల్లో చేర్పించడమంటే ప్రభుత్వ విద్యను అవమానించడమేనని అన్నారు. మండల నాయకులు కోరం మురళి, నరేష్, భద్రయ్య, ఎం.విజయరామ్, తుర్రం రమేష్, కనితి రమేష్, సోయం శ్రీను, మట్ట లక్ష్మీనర్సు, నూప రమేష్, రాజేష్ పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

చండ్రుగొండ: ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి మండలకేంద్రం చండ్రుగొండలోని ప్రధానసెటర్‌లో ఉన్న టీఆర్‌ఎస్‌పార్టీ స్థూపం వద్ద దివ్యాంగులు శనివారం పాలాభిషేకం చేశారు. రూ.3,016 నుంచి 4,016 నెలవారి పింఛన్ పెంచడంతో దివ్యాంగులు సీఎం కేసీఆర్‌తోపాటు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరవుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దార వెంకటేశ్వరరావు, దివ్యాంగుల మండల కమిటీ నాయకులు బత్తుల గోవిందయ్య, కె.కరుణాకర్, పెంబుల కిరణ్, సాదీఖ్, పున్నం, రావికంపాడు సర్పంచ్ రణ్యా పాల్గొన్నారు.

రేపు సర్వసభ్య సమావేశం

దమ్మపేట: నేడు (సోమవారం) మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నామని ఎంపీడీఓ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో సమస్యలు, అభివృద్ధిలో పనులు తదితర విషయాలపై సమగ్రంగా చర్చిస్తామని వెల్లడించారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

137 కేసులు పరిష్కారం

- రాజీమార్గం ద్వారానే ఇది సాధ్యం
- లోక్ అదాలత్‌లో మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి వెంకటేశ్వర్లు

మణుగూరురూరల్: మణుగూరు ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 137కేసులు పరిష్కారమైనట్లు మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ.. క్షణికావేశంలో జరిగే నేరాలు, తప్పుల ద్వారా కోర్టు కేసుల్లో చిక్కుకుని తమ జీవితాలను ఛిద్రం చేసుకోవద్దన్నారు. అలాంటి కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. లోక్ అదాలత్‌లో మణుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 73కేసులు, అశ్వాపురంలో 49కేసులు, ఏడూళ్లబయ్యారం 15.. మొత్తం 137 కేసులు పరిష్కరించినట్లు మెజిస్ట్రేట్ తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేదరమెట్ల శ్రీనివాస్‌రావు, డీఎస్పీ రాఘవేంద్రరావు, న్యాయవాదులు కవిత, భాస్కర్, రవి, సరస్వతి, శైలజ, సావిత్రి, పద్మావతి, విజయ పాల్గొన్నారు.

డీహెచ్ అవినీతిపై విచారణ జరపాలి

చండ్రుగొండ: రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు తన ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాలు చేసుకోవాలని లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్‌నాయక్ సూచించారు. చండ్రుగొండలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. డీహెచ్ అవినీతికి పాల్పడినట్లు గతంలో విజిలెన్స్ విచారణలో తేలిందన్నారు. ఇప్పుడు జీఎస్‌ఆర్ ట్రస్టు ద్వారా కొత్తగూడెంలోనే కార్యక్రమాలు చేయడం ఏమిటన్నారు. డీహెచ్‌ను సస్పెండ్ చేసి విచారణ జరపకపోతే ఈనెల 30న ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. నాయకులు మోహన్‌నాయక్, కేశవ్ నాయక్, లకావత్ నాగేశ్వరరావు, అరుణ్‌నాయక్ పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం

దమ్మపేట: మండల పరిధిలోని మందలపల్లి, గట్టుగూడెం సబ్‌స్టేషన్‌ల పరిధిలో ఉన్న వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం ఏర్పడనున్నట్లు ఏడీఈ వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మందలపల్లి, గట్టుగూడెం గ్రామాల్లో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో మరమ్మతులు కారణంగా నేడు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

వ్యాన్ ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలు

అశ్వారావుపేటరూరల్: వ్యాన్ ఢీకొన్న ఘటనలో ఓ వద్దుడు శనివారం తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రంలోని ఏఎస్‌ఆర్ నగర్‌కు చెందిన పత్తిపాటి కామేశ్వరరావు అనే వృద్ధుడు ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్లే క్రమంలో స్థానిక సాయిబాబా ఆలయం వద్ద బొలేరో వ్యాన్ ఢీకొట్టింది. దాంతో వృద్ధుడికి తీవ్ర గాయాలు కాగా.. గమనించిన స్థానికులు ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు అందలేదని, ఎస్సై రాజేశ్ కుమార్ తెలిపారు.

ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నియామకం

అశ్వారావుపేటరూరల్: తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర స్థాయి కార్యదర్శిగా అశ్వారావుపేట మండలం పేరాయిగూడెం గ్రామానికి చెందిన బొడ్డపాటి రమాదేవిని నియమించినట్లు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కట్రం స్వామి దొర తెలిపారు. అశ్వారావుపేట మండల వాసి, సీనియర్ మహిళా నాయకురాలికి రాష్ట్ర స్థాయి పదవి కేటాయించడం పట్ల ఆయనతోపాటు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

ఒక్కరోజులోనే ధ్రువపత్రం జారీ చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి

చర్ల: చేతివృత్తిదారులు కులధ్రువీరణపత్రాల కోసం దరఖాస్తు చేసుకుంటే ఒక్కరోజులోనే వారికి ధ్రువపత్రం జారీ అయ్యేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చేతి వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలనే సంకల్పంతో చేసిన ప్రకటన నేపథ్యంలో చేతివృత్తిదారులంతా కుల ధ్రువీకరణ పత్రాల కోసం రెవెన్యూ కార్యాలయాలు, మీ సేవా కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారని, వివిధ కారణాల చేత అధికారులు ధ్రువపత్రాలను జారీ చేయడంలో జాప్యం చేస్తున్నారని ఆయన అన్నారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కొండా చరణ్, నాయకులు పాలెం చుక్కయ్య, లక్ష్మి, బాబూరావు, నాగరాజు, కొండా కౌషిక్, మునిగెల శివ, కనితి భానుప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి

దుమ్ముగూడెం: అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఎం భద్రాచలం నియోజకవర్గం కోకన్వీనర్ కారం పుల్లయ్య డిమాండ్ చేశారు. శనివారం దుమ్ముగూడెం గ్రామంలో జోన్ జనరల్ బాడీ సమావేశం యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. సొంత స్థలం ఉన్న వారికి రూ.5లక్షలు కేటాయించి ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్త రేషన్ కార్డులు, పెన్షన్ మంజూరు చేయాలని, చదువుకున్న యువతీ, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కొర్సా చిలకమ్మ, మర్మం చంద్రయ్య, వై. శ్రీనుబాబు, మర్మం సమ్మక్క, కాక కృష్ణ, బర్రి నర్సింహారావు, చుక్క సతీష్, ఎస్‌కె.అహ్మద్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కారం పుల్లయ్య

రియల్టర్ల నూతన కమిటీ ఎన్నిక

అశ్వారావుపేటరూరల్: రియల్టర్లు, ఏజెంట్ల నూతన మండల కమిటీను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు అశ్వారావుపేటలో జరిగిన తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సమావేశంలో మండల అధ్యక్షుడిగా బత్తిన పార్థసారిధి, కార్యదర్శిగా దాసరి శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. సమావేశంలో యూనియన్ బాధ్యులు కాల్వ సుధాకర్, దస్తగిర్, తాడేపల్లి సిద్దూ, వెంకట్రావు, హేమంత్, బండారు శ్రీను పాల్గొన్నారు.

వృద్ధాశ్రమాల్లో అన్నదానం

అశ్వాపురం: పొంగులేటి శ్రీనన్న సైన్యం మండల కన్వీనర్ ముత్తినేని వాసు జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని సీతరాంపురం, జగ్గారం గ్రామాల్లోని మానవీయ, అరీఫా-రోష్ని వృద్ధాశ్రమాల్లో శనివారం ఎంపీపీ ముత్తినేని సుజాత ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వృద్ధులతో కలిసి ఎంపీపీ సుజాత కేక్ కట్ చేశారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయం ఆవరణలో పొంగులేటి శ్రీనన్న సైన్యం ఆధ్వర్యంలో వాసు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పొంగులేటి శ్రీనన్న సైన్యం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి వితరణ

అశ్వాపురం: మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన అగ్ని ప్రమాద బాధిత కుటుంబం చాప పాపారావు కుటుంబానికి ప్రభుత్వ విప్, రేగా కాంతారావు ఆదేశాల మేరకు శనివారం బీఆర్‌ఎస్ పార్టీ మణుగూరు యువజన నాయకుడు నవీన్ బాబు బృందం ఆధ్వర్యంలో రెండు నెలలకు సరిపడా బియ్యం, నిత్యావసర వస్తువులు వితరణగా అందజేశారు. బీఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, ఉమామహేశ్వరరావు, సతీష్, సూర్యం, రఘురామరాజు, నరసింహారావు, శ్రీరాం, బ్రహ్మం, వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

మణుగూరురూరల్: నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తున్న ప్రైవేట్ సంస్థలపై సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు వెలగపల్లి జాన్ డిమాండ్ చేశారు. శనివారం యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధన, కార్మికుల సంక్షేమంలో ముందంజలో నిలిచే సింగరేణి సంస్థ.. నిబంధనలను అతిక్రమించి పనులు చేస్తున్న ప్రైవేట్ కంపెనీల పట్ల ఉదాసీనంగా వ్యవహరించడం సరికాదన్నారు. సమావేశంలో నాయకులు బి.పెదనాగయ్య, రాజలింగు, డీవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

అమిత్‌షా సభను జయప్రదం చేయండి


చండ్రుగొండ: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బోగి కృష్ణ

చండ్రుగొండ: ఈ నెల 15న ఖమ్మంలో నిర్వహించతలపెట్టిన కేంద్రహోం మంత్రి అమిత్‌షా సభను జయప్రదం చేయాల్సిందిగా బీజేపీ మండల అధ్యక్షుడు బోగి కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా పార్టీ నాయకత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ దిశగా పార్టీ శ్రేణులు శ్రమించి పనిచేయాలని అన్నారు. సమావేశంలో ఆ పార్టీ జిల్లా నాయకులు నల్లమోతు రఘుపతిరావు, మండల నాయకులు రాంపండు, జంగా సత్యనారాయణరెడ్డి, మరకాల రవిందర్‌రెడ్డి పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: బీజేపీ అగ్రనాయకుడు కేంద్ర హోం మత్రి అమిత్‌షా పాల్గొనే బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి జెట్టి వెంకటరాజు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని రేగుబల్లి గ్రామంలో నిర్వహించిన మండల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఈ నెల 15వ తేదీన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఖమ్మం పటేల్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభకు హాజరు అవుతున్నారని ఈ సభకు దుమ్ముగూడెం మండలం నుంచి సుమారు 500 మంది కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తెల్లం శేఖర్, నాయకులు కుర్సం వసంతరావు, తెల్లం చలపతి, పూనెం ఏడుకొండలు, కోర్స కామయ్య, కోర్స రఘువయ్య తదితరులు పాల్గొన్నారు.

డీఈఈ కార్యాలయం ప్రారంభం

ములకలపల్లి: ములకలపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన రహదారులు, భవనాలశాఖ ఉప కార్యనిర్వాహణ ఇంజనీరు కార్యాలయం (డీఈఈ ఆఫీస్)ను సంబంధిత శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (క్వాలిటీ కంట్రోల్) లక్ష్మణ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మరింత చేరువ కావాలనే సంకల్పంతోనే ప్రభుత్వం నూతనంగా డీఈఈ కార్యాలయాలను ఏర్పాటు చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో వరంగల్ ఎస్ఈ (క్వాలిటీ కంట్రోల్) ఏవీ. రావు, డీఈఈలు శ్రీనివాసరావు, బషీర్, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, ఏఈలు లఖన్‌నాయక్, శ్రీనివాసరావు, కృష్ణార్జున్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు పువ్వాల మంగపతి తదితరులు పాల్గొన్నారు.


కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఈ లక్ష్మణ్

కలెక్టర్‌కు సత్కారం

భద్రాచలంఅర్బన్: తలసేమియా బాధితులకు వార్డు నిర్మించేందుకు సహకరించిక కలెక్టర్ అనుదీప్‌ను రెడ్ క్రాస్ సొసైటీ స్థానిక ప్రతినిధుల ఆధ్వర్యంలో శనివారం సత్కరించారు. జిల్లాలోని గిరిజనులలో తలసేమియా, సికిల్ సెల్, రక్తహీనత వ్యాధులు ఎక్కువగా ఉన్నాయని, వీటి నివారణ, చికిత్స కోసం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం వారు 20 పడకల తలసేమియా సికిల్ సెల్ అనిమియా వార్డును బ్లడ్ బ్యాంక్‌లో భాగంగా నిర్మించాలని ప్రతిపాదించారు.

ఈ భవన నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సానుకూలంగా స్పందించి రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్రా అధ్యక్షురాలు తమిళసై సౌందరరాజన్‌కు ప్రతిపాదనలు సమర్పించగా గవర్నర్ మార్చి 22న రూ.20 లక్షలు, 2వ దఫాగా ప్రస్తుతం రూ.26 లక్షలు మొత్తంగా 46 లక్షల రూపాయలను గిరిజన సంక్షేమం కోసం నిధులు విడుదల చేశారు. ఈ భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి ఆరోగ్యశ్రీ పథకంలో సంబంధిత వ్యాధులను జత పరుస్తామని, ఉచితంగా మందులు అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాచలం కార్యవర్గం .. జిల్లా కలెక్టర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఐఆర్సీఎస్ జిల్లా కోర్డినేటర్ డా.ఎస్ఎల్ కాంతారావు, వై.సూర్యనారాయణ, ఏ.రాజు రెడ్డి, వై.భానుప్రసాద్, వి.కామేశ్వరరావు, ఆరుద్ర సత్యనారాయణ, రవి, బాబు తదితరులు పాల్గొన్నారు.

'పీపుల్స్ మార్చ్' వేడుకలు


దుమ్ముగూడెం: వ్యాధి బాధితురాలికి పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

చర్ల: సీఎల్పీ నేత బట్టీ విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం చర్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. టీపీసీసీ సభ్యుడు, ఎల్‌డీఎం కోఆర్డినేటర్ నల్లపు దుర్గాప్రసాదరావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ గీదా కోదండరామయ్య, ఎంపీటీసీ సభ్యులు మడకం పద్మ, కుంజా నాగేశ్వరావు పార్టీ మండల కార్యదర్శి ఆవుల విజయభాస్కర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నల్లపు దుర్గాప్రసాదరావు మాట్లాడారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా పాదయాత్ర సజావుగా ముందుకు సాగిపోతోందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ డివిజన్ నాయకులు కారంపూడి సాల్మన్, యూత్ కాంగ్రెస్ నాయకులు కే విజయకుమార్‌నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బూర్గంపాడు: కాంగ్రెస్ నాయకులు బూర్గంపాడులోని పార్టీ కార్యాలయంలో శనివారం కేక్‌కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు చల్లా వెంకటనారాయణ, మందా నాగరాజు, భూక్యా సుగుణ, కువ్వారపు వెంకటేశ్, రాములు, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో శనివారం కేక్ కట్ చేశారు. భట్టికి, కార్యకర్తలకు శుభాభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బీరం సుధాకర్‌రెడ్డి, పీరినాకి నవీన్, కొత్తపల్లి సత్యనారాయణ, కె మాధవరావు, లతీఫ్, శివ, నాగేశ్వరరావు, మల్లేష్, పవన్, నాగరాజు, నరేష్, మహేష్, మధు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తలపెట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర వెయ్యి కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి దుమ్ముగూడెం వైద్యశాలలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. శనివారం భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఆదేశాలు మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లంక అబ్బులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేశారు. నాయకులు బైరెడ్డి సీతారామరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దర్శి సాంబశివరావు,అన్నెం నారాయణ మూర్తి,లంక శివ, జిల్లా సోషల్ మీడియా చైర్మన్ కనుబుద్ది దేవా, కోడి చంటి, జిలకర వెంకటశ్వర్లు, కోర్స రాఘవ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.